మాజీ జడ్పీటీసీకి ఎమ్మెల్సీ కోటిరెడ్డి పరామర్శ

మాజీ జడ్పీటీసీ పెద్దులును పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

హాలియా, జనవరి 2 : ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి గురువారం మాజీ జడ్పీటీసీ ఇరిగి పెద్దులను పరామర్శించారు. ఇటీవల ఇరిగి పెద్దులు గుండె శస్త్ర చికిత్స చేయించుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ మండలంలోని యాచారం గ్రామంలోని ఆయన ఇంటికి వెళ్లి ఆరోగ్య సమాచారం అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నాయకులు బాబురావునాయక్, శివయ్య ఉన్నారు.

తిరుమలగిరి(సాగర్) : మండల కేంద్రానికి చెందిన శాగం పెద్దిరెడ్డి మాతృమూర్తి శాగం శాంతమ్మ ఇటీవల మృతిచెందారు. ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి గురువారం వారి ఇంటికి వెళ్లి శాంతమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ అల్లి పెద్దిరాజు యాదవ్, బీఆర్ఎస్ నాయకులు పాశం గోపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు రావుల చినభిక్షంయాదవ్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నాగెండ్ల వెంకట్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.

ఎమ్మెల్సీకి పలువురి శుభాకాంక్షలు

గుర్రంపోడ్ : ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డిని గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్‌రెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ యువ నాయకులు మునుకుంట్ల రాజేశ్‌రెడ్డి నారోజు వెంకటాచారి, అందుగుల స్వరణ్, పరిపూర్ణాచారి, అజయ్ కుమార్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి బీమా చెక్కు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటాం

- మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

మాల్,జనవరి 2: బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. చింతపల్లి మండలం ధైర్యపురి తండాకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు రమావత్ కేశవులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అతడి కుటుంబానికి పార్టీ సభ్యత్వం ద్వారా ప్రమాదబీమా కింద మంజూరైన రూ.2 లక్షల చెక్కును గురువారం ఆయన అందించారు. అనంతరం మండలంలోని పలు గ్రామాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ కుంభం శ్వేతా శ్రీశైలంగౌడ్, నాయకులు ప్రసాద్, ఉజ్జిని రఘురాం, బాల్‌సింగ్, చందర్‌నాయక్, కల్యాణ్, మల్లాచారి, శివరాజ, మహేశ్ ఉన్నారు.

బ్రహ్మచారి కుటుంబానికి చిరుమర్తి పరామర్శ

బ్రహ్మచారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్, జనవరి 2 : నకిరేకల్ బ్రహ్మంగారి గుడి మాజీ చైర్మన్ కంచర్ల బ్రహ్మచారి గురువారం తెల్లవారు జామున గుం డెపోటుతో మృతి చెం దారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వారి ఇంటికి వెళ్లి బ్రహ్మచారి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మున్సిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, మాజీ ఎంపీటీసీ గుర్రం గణేశ్ ఉన్నారు.

రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం

పనులు ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

నీలగిరి, జనవరి 2 : నల్లగొండ పట్టణంలోని బస్టాండ్ నుంచి గొల్లగూడ వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులను గురువారం మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ పట్టణ జనాభా పెరుగుతుందని, దానికి అనుగుణంగా రోడ్ల వెడల్పు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న రోడ్డు వెడల్పు పనులను నాణ్యతతో చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్‌గౌడ్, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

హాస్టళ్లలో పరిశుభ్రత పాటించాలి

- డీఎస్‌ఓ వెంకటేశ్వర్లు

హాస్టల్ వంట గదిని పరిశీలిస్తున్న డీఎస్‌ఓ

గుర్రంపోడ్, జనవరి 2: హాస్టళ్లలో సిబ్బంది పరిశుభ్రత పాటించాలని జిల్లా పౌర సరఫరాల అధికారి వి.వెంకటేశ్వర్లు ఆదేశించారు. మం డల కేంద్రంలోని మోడల్ స్కూల్ హాస్టల్‌ను గురువారం ఆయన తనిఖీ చేశారు. వంట గది, స్టోర్ రూమ్‌ను పరిశీలించారు. విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీఓ మంజుల, సివిల్ సప్లయ్ ఆర్ఐ సైదులుగౌడ్, కేర్ టేకర్ స్వాతి ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

SSC MEMO పోయినది
SK.షాహీన్, W/o. ఇల్యాస్ బాబా, H.No.1-662, R/o.అంగడిపేట "X" రోడ్ (మం) PA పల్లి (జి) నల్లగొండ. నా యొక్క SSC Memo హాలియా నుండి అంగడిపేట బస్‌లో ప్రయాణిస్తుండగా పోయింది. దొరికిన వారు ఈ నెంబర్ కి ఫోన్ చేయగలరు. 9515906781.
NLG-

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | చౌటుప్పల్ : 9182777638

పెండింగ్ భూ సమస్యలను పరిష్కరించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

కలెక్టర్‌కు మొక్క అందిస్తున్న మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు

మర్రిగూడ(నాంపల్లి), జనవరి 2 : పెండింగ్ భూ సమస్యలను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. గురువారం నాంపల్లి తాసీల్దార్ కార్యాలయాన్ని ఆమె తనిఖీ చేశారు. ధరణి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించారు. ఆర్ఐ, సర్వేయర్ దరఖాస్తు దారునితో పాటు క్షేత్రస్థాయికి వెళ్లి జియో కోఆర్డినేట్స్‌తో సహా వివరాలను సమర్పించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీఓను ఆదేశించారు. ఆమె వెంట తాసీల్దార్ జి.దేవాసింగ్, ఎంపీడీఓ స్వర్ణకుమారి, అధికారులు ఉన్నారు.

కస్తూర్బా పాఠశాల తనిఖీ

నల్లగొండ సిటీ : కనగల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం తనిఖీ చేశారు. విద్యార్థినులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి నోట్ బుక్స్, పెన్నులు, చాక్లెట్లు పంపిణీ చేశారు. పాఠశాల పరిసరాలు, వంటగదిని పరిశీలించారు. భోజనం నాణ్యతగా ఉండాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. అంతస్తు పైభాగంలో అదనపు తరగతి గదులను మంజూరు చేయించినట్లు కలెక్టర్ తెలిపారు. ఆమె వెంట తాసీల్దార్ పద్మ, ఎంపీఓ సుమలత, ఎంఈఓ ఉన్నారు.

సీఎంఆర్ డెలివరీకి అనుమతించాలి

- కలెక్టర్‌కు జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ వినతి

నల్లగొండ ప్రతినిధి, జనవరి2(నమస్తే తెలంగాణ): 2024-25 వానకాలం సీజన్‌లో రైస్‌మిల్లర్లు దిగుమతి చేసుకున్న ధాన్యానికి సంబంధించిన సీఎంఆర్ డెలివరీ చేయడానికి ప్రభుత్వం నుంచి అనుమతి ఇప్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని జిల్లా రైస్‌మిల్లర్స్ ప్రతినిధులు కలిసి విజ్ఞప్తి చేశారు. గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందించారు. 2023-24 వానకాలం సీజన్‌కు సంబంధించి 100 సీఎంఆర్ పూర్తి చేశామని తెలిపారు. యాసంగి సీజన్‌కు సంబంధించి 86 శాతం సీఎంఆర్ పూర్తి చేసినట్లు, కొందరు రైస్‌మిల్లర్లు వంద శాతం పూర్తి చేసి ఖాళీగా ఉన్నట్లు కలెక్టర్‌కు వివరించారు. అందుకే 2024-25 వానకాలం సీజన్‌కు సంబంధించిన ధాన్యాన్ని సైతం సీఎంఆర్ చేసేందుకు మిల్లర్లు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌ను కూడా కలిసి తమ పరిస్థితిని వివరించారు. ఈ సందర్భంగా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కలెక్టర్, జేసీలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నల్లగొండ జిల్లా రైస్‌మిల్లర్స్ గౌరవాధ్యక్షుడు చిట్టిపోలు యాదగిరి, అధ్యక్షుడు కర్నాటి నారాయణ, జనరల్ సెక్రటరీ రేపాల భద్రాద్రిరాములు, సభ్యులు జూలకంటి ఇంద్రారెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మిర్యాలగూడ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కలెక్టర్ ఇలా త్రిపాఠిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కర్నాటి రమేశ్, మిర్యాలగూడ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వెంకటరమణచౌదరి పాల్గొన్నారు.

ప్రభాకర్‌కు డాక్టరేట్ అందిస్తున్న దోమల రమేశ్

నర్సాపూర్ వాసికి ఎంజీయూ డాక్టరేట్

రామగిరి, జనవరి 2: నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ డిపార్టుమెంట్ ఆఫ్ కెమిస్ట్రీలో హైదరాబాద్‌లోని నర్సాపూర్‌కు చెందిన గడ్డం ప్రభాకర్ పీహెచ్‌డీ పూర్తి చేసి డాక్టరేట్ అందుకున్నారు. కెమిస్ట్రీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ దోమల రమేశ్ పర్యవేక్షణలో 'సింథసిస్ , బయోలాజికల్ యాక్టివిటీ అండ్ డాకింగ్ స్టడీ ఆఫ్ ఆక్సాడయోజోలీల్ పైరజైన్ పిరిడిన్ అండ్ అరైల్ డెరివేటివ్స్' అంశంపై పరిశోధన చేసి గ్రంథం సమర్పించడంతో యూనివర్సిటీ ఆయనకు డాక్టరేట్ అందించింది. కాగా ఎంజీయూలో దోమల రమేశ్ వద్ద ఇప్పటి వరకు ఐదుగురు పీహెచ్‌డీ పూర్తి చేశారు. ప్రభాకర్ ప్రస్తుతం నర్సాపూర్‌లోని బీవీ రాజు ఇంజినీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.

ఎంజీయూ హాకీ జట్టు కెప్టెన్‌గా విజయ్

చిట్యాల, జనవరి 2 : సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ హాకీ టోర్నమెంట్‌లో పాల్గొనే ఎంజీయూ జట్టు కెప్టెన్‌గా చిట్యాల మండలం పెద్దకాపర్తికి చెందిన ఓర్సు విజయ్ ఎంపికయ్యారు. విజయ్ చౌటుప్పల్‌లోని ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో బీపీఈడీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. విజయ్ ఎంపిక పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

నల్లగొండ టూటౌన్ సీఐగా రాఘవరావు బాధ్యతలు

నీలగిరి, జనవరి 2 : నల్లగొండ టూటౌన్ సీఐగా రాఘవరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకు ముందు సీఐగా పని చేసిన డానియల్‌కుమార్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు రావడంతో ఆయనను ఐజీ కార్యాలయానికి అటాచ్ చేశారు. ఆయన స్థానంలో విజిలెన్స్ సీఐగా పని చేస్తున్న రాఘవరావును నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. టూటౌన్ ఎస్ఐ రావుల నాగరాజు, రూరల్ ఎస్ఐ సైదాబాబు, సిబ్బంది సీఐకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

విద్యుత్ అధికారిపై కేసు

నల్లగొండ సిటీ, జనవరి2: విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే దర్వేశిపురం వంతెన వద్ద ఒరిస్సాకు చెందిన వలస కూలీ మృతి చెందాడని, దాంతో సదరు లైన్‌మెన్‌పై గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పి.విష్ణుమూర్తి తెలిపారు. ఎల్‌టీ లైన్ తెగి కింద పడి ప్రమాదకరంగా ఉందని సంబంధిత రైతులు లైన్‌మెన్ దృష్టికి తీసుకు పోయినా పట్టించుకోకపోవడంతో ప్రమాదం జరిగిందని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి ఒకరి మృతికి కారణమైన లైన్‌మెన్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

ఆర్థిక సాయం

చందంపేట(నేరేడుగొమ్ము), జనవరి 2 : నేరేడుగొమ్ము మండలంలోని కాచరాజుపల్లి గ్రామానికి చెందిన బద్దెల అంజయ్యపై ఇటీవల అమ్రాబాద్ అటవీ ప్రాంతంలో ఎలుగుబంటి దాడి చేయడంతో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నాడు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయుడు నేనావత్ కిషన్ నాయక్ గురువారం అంజయ్యను పరామర్శించి చికిత్స నిమిత్తం రూ.30వేలను అందించారు.

కొత్త సంవత్సరంలో జిల్లాకు మంచి పేరు తేవాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నీలగిరి, జనవరి 2 : నూతన సంవత్సరం-2025లో జిల్లా అధికారులు, సిబ్బంది కష్టపడి పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. గురువారం కలెక్టర్ కార్యాలయలో పలువురు జిల్లా అధికారులు, సిబ్బంది, ఉద్యోగులు జిల్లా కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు, పూల మొక్కలు, బెడ్ షీట్లు, నోట్‌బుక్స్ అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో సమర్థవంతమైన అధికారులు, సిబ్బంది ఉండడం వల్లే గతేడాది ధాన్యం సేకరణ, ఇందిరమ్మ ఇండ్ల సర్వే వంటి అంశాల్లో జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ఇందుకు కృషి చేసిన వారిని ఆమె అభినందించారు. కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో జేసీ శ్రీనివాస్, డీఆర్ఓ అమరేందర్, ఆర్డీఓలు అశోక్‌రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు మస్న శ్రీనివాస్ ఉన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిచడమే లక్ష్యం

- ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

గురుకులంలో భోజనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

చండూరు/మునుగోడు, జనవరి2: విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం చండూరు మండలం బోడంగిపర్తిలోని జోతిబా పూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలను, మునుగోడు మండల కేంద్రంలోని బాలిక గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. పాఠశాల ఆవరణ, తరగతి గదులు, స్టోర్‌రూం, వంటగదిని పరిశీలించారు. పాఠశాల పడక గదులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని సిబ్బందిని ఆదేశించారు. పాఠశాలలో సోలార్ హీటర్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, తాసీల్దార్ గుగులోతు దశరథ, ఎంపీడీఓ రాంరెడ్డి, ఎంఈఓ ఊట్కూరి సుధాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జాల రామకృష్ణ, నాయకులు ఉన్నారు.

గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహం తనిఖీ

సబ్‌కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న విద్యార్థిని

మిర్యాలగూడ, జనవరి 2: సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ గురువారం పట్టణంలోని గిరిజన సంక్షేమ బాలికల వసతిగృహాన్ని సందర్శించారు. వంటగదిని, భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థినులకు చాక్లెట్లు అందించారు. విద్యార్థినులు సబ్ కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట తాసీల్దార్ హరిబాబు ఉన్నారు.

నేటి నుంచి డబుల్ బెడ్రూం ఇండ్ల పరిశీలన

- సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

రామగిరి, జనవరి 2: ఈ నెల 3 నుంచి 5 వరకు జిల్లాలోని డబుల్ బెడ్రూంలను సీపీఎం ఆధ్వర్యంలో పరిశీలన చేయనున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. డబుల్ బెడ్రూం ఇండ్లు ప్రస్తుతం ఏ స్థితిలో ఉన్నాయనే విషయాన్ని పార్టీ మండల కమిటీలు పరిశీలించాలని సూచించారు. కమిటీలు పరిశీలన చేసిన అంశాలతో ఈ నెల 6న తాసీల్దార్లకు వినతి పత్రాలు, అందించడంతో పాటు లబ్ధిదారులతో ధర్నాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇండ్ల కోసం సుమారు 30 వేల మంది దరఖాస్తు చేసుకున్నారని, పూర్తయిన డబుల్ బెడ్రూంలను లబ్ధిదారులకు అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పంపిణీ చేయకుంటే ఈ నెల 26 తర్వాత సీపీఎం ప్రత్యక్ష కార్యాచరణ చేపడుతుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

కాల్వలో గల్లంతైన ఇంజినీర్ మృతదేహం లభ్యం

మిర్యాలగూడ రూరల్, జనవరి2 : నాగార్జునసాగర్ ఎడమకాల్వలో గల్లంతైన ఇంజినీర్ విజయ్‌గోస్వామి మృతదేహం గురువారం గరిడేపల్లి మండలం పొనుగోడు రిజర్వాయర్‌లో లభించినట్లు రూరల్ ఎస్ఐ సీహెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని ఐలాపురం గ్రామం వద్ద సాగర్ ఎడమ కాల్వలో బుధవారం ఈతకు వెళ్లిన యాదాద్రి పవర్‌ప్లాంట్ ఇంజినీర్లు కార్తీక్ మిశ్ర, విజయ్ గోస్వామి నీటి ఉధృతికి కొట్టుకు పోయి గల్లంతయ్యారు. పోలీసులు వారి ఆచూకీ కోసం ప్రత్యేక బృందంతో గాలింపు చర్యలు చేపట్టగా విజయ్‌గోస్వామి మృతదేహం లభ్యమైంది. మరో ఇంజినీర్ కార్తీక్ మిశ్ర ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని ఎస్ఐ పేర్కొన్నారు.

గుర్తు తెలియని మహిళ మృతదేహం

మాడ్గులపల్లి : మండలంలోని పెద్దదేవులపల్లి రిజర్వాయర్ అవుట్‌పాల్ వద్ద గురువారం గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైనట్లు ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు. రిజర్వాయర్ అవుట్‌పాల్ వద్ద 25 నుంచి 30 సంవత్సరాల వయస్సు కలిగిన మహిళ మృతదేహం కొట్టుకు రాగా వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకొని దానిని వెలికితీశారు. మృతదేహంపై మెరూన్ కలర్ టాప్, రెడ్ కలర్ లెగ్గిన్ ఉన్నాయని, ఆమె మూడు రోజుల క్రితం నీళ్లలో పడి మృతిచెందినట్లు భావిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని మిర్యాలగూడ ప్రభుత్వ ఆస్పత్రిలో భద్రపర్చినట్లు పేర్కొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో శ్రమదానం

చిట్యాల,జనవరి 2 : సీపీఎం ఆధ్వర్యంలో వెల్మినేడు గ్రామ పంచాయతీ పరిధిలోని సుర్కంటిగూడెంలో గురువారం శ్రమదానం చేశారు. సుర్కంటి గూడెంలో మురుగు కాల్వను సగం నిర్మించి వదిలివేయటంతో మురుగు నీరు నిలిచి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దాంతో నాయకులు కాల్వను పూర్తి చేసి, పైపులు వేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యుడు నరేశ్, శాఖ కార్యదర్శి మోహన్‌రెడ్డి, వెంకట్రామయ్య, బుచ్చిరెడ్డి, నర్సిరెడ్డి, శంభయ్య, పాల్గొన్నారు.

మాజీ మంత్రులకు భాస్కర్‌రావు శుభాకాంక్షలు

మిర్యాలగూడ, జనవరి 2 : మాజీ మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని గురువారం మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు హైదరాబాద్‌లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.

నకిరేకల్‌లో సమ్మెలో పాల్గొన్న హమాలీలు

పెరిగిన హమాలీ రేట్ల జీఓను విడుదల చేయాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి

నకిరేకల్, జనవరి 2 : సివిల్ సప్లై రేట్ల ఒప్పందం ప్రకారం జీఓ విడుదల చేసి పెరిగిన రేట్ల ప్రకారం బకాయిలు విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాకార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నకిరేకల్ సివిల్ సప్లై గోదాం పాయింట్ వద్ద హమాలీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మె రెండో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే సివిల్ సప్లై రేట్ల ఒప్పందం కాలపరిమితి ముగిసి సంవత్సరం దాటిపోయిందన్నారు. అక్టోబర్‌లో సివిల్ సప్లై అధికారులకు, యూనియన్ నాయకులకు మధ్య చర్చలు జరిగి రేట్లు పెరిగినప్పటికీ నేటికీ జీఓ విడుదల చేయకుండా అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా కార్యదర్శి దోనకొండ వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాస్, గోదాం మేస్త్రీ భద్రయ్య, అశోక్, శ్రీనివాస్, పరమేశ్, ముత్తయ్య, రవి, బాలస్వామి, సైదులు, బాలరాజు పాల్గొన్నారు.

దేవరకొండలో..

చందంపేట(దేవరకొండ) : దేవరకొండ పట్టణంలోని గోదాము వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సివిల్ సప్లై హమాలీలు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా హమాలీ యూనియన్ నాయకుడు అంజనేయులు మాట్లాడుతూ తమ డిమాండ్లు నెరవేర్చే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. హమాలీల సమ్మెతో రేషన్ షాపులకు బియ్యం సరఫరా నిలిచిపోయింది. కార్యక్రమంలో శివ, మహేశ్, గణేశ్, శ్రీశైలం, వెంకన్న, మహేశ్, రమేశ్ పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- డీఎంహెచ్‌ఓ శ్రీనివాస్

కనగల్ పీహెచ్‌సీని పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ శ్రీనివాస్

నల్లగొండ సిటీ, జనవరి 2 : ఆస్పత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని డీఎంహెచ్‌ఓ పుట్ల శ్రీనివాస్ అన్నారు. గురువారం కనగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఫార్మసీ స్టోర్‌ను తనిఖీ చేశారు. రికార్డులతో పాటు రిజిస్టర్‌ను పరిశీలించారు. ఆయన వెంట డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, కనగల్ పీహెచ్‌సీ డాక్టర్ రామకృష ఉన్నారు.

కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య

సమావేశంలో మాట్లాడుతున్న నారి ఐలయ్య

కొండమల్లేపల్లి, జనవరి 2 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని పాలశీతలికరణ కేంద్రంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీతో సంబంధం లేకుండా వ్యవసాయ కార్మికులందరికీ రూ.12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఉడుమండ్ల రాములు, నాయకులు కంబాలపల్లి అనంద్, పోలే యాదయ్య, లక్ష్మమ్మ, వెంకటయ్య, కున్‌రెడ్డి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీఎంఆర్ కళాశాల యానమాన్యంపై కేసు నమోదు చేయాలి

-బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపేందర్

సమావేశంలో మాట్లాడుతున్న దీపేందర్

నల్లగొండ రూరల్, జనవరి 2: సీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాల బాలికల హాస్టల్లోని బాత్రూంలో రహస్య కెమెరాలు పెట్టి విడియోలు చిత్రీకరించి విద్యార్థినులను బ్లాక్ మెయిల్ చేస్తున్న వంట సిబ్బందిపై, ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, కళాశాల గుర్తింపును రద్దు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపేందర్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. సమావేశంలో బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి ఎలిజాల వెంకటేశ్వర్లు, బొల్ల నాగరాజు, అనిల్ పాల్గొన్నారు.

ఏబీ బర్ధన్‌కు సీపీఐ నాయకుల నివాళి


బర్ధన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

రామగిరి, జనవరి 2: సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి ఏబీ బర్ధన్ 9వ వర్ధంతి సందర్భంగా గురువారం పట్టణంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పలువురు నాయకులు పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, నాయకులు పల్లా దేవేందర్‌రెడ్డి, శ్రావణ్‌కుమార్, వెంకటేశ్ పాల్గొన్నారు.

చందంపేట(దేవరకొండ) : దేవరకొండ పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో బర్ధన్ చిత్రపటానికి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు రంగారెడ్డి, ఆంజనేయులు, జూలూరి వెంకట్రాములు, మైనొద్దీన్, యాదయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.